వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మనసేత్రం
Follow
పేజీలు 10
శనివారం, డిసెంబరు 27, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం .. ముగ్గురు మృతి

ఏలూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. భీమడోలు మండలం సూరప్పగూడెం ఫ్లైఓవర్ వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. బైక్‌పై ప్రయాణిస్తున్న సమయంలో అతివేగం లేదా ఇతర కారణాల వల్ల వాహనం అదుపుతప్పి ఫ్లైఓవర్ వద్ద ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు. మృతులు ద్వారకా తిరుమల ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే భీమడోలు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్లైఓవర్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సిక్కుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

- వారి ప్రాణత్యాగం దేశ ధైర్యసాహసాలు, వీరత్వం, శౌర్యానికి ప్రతీక
- 2035 నాటికి వలసవాద మనస్తత్వం పూర్తిగా వదిలించుకోవాలి
- 'వికసిత్ భారత్' లక్ష్య సాధన బాధ్యత యువతపై ఉంది

'వీర్ బాల్ దివస్'లో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు



2లో

## బాల పురస్కారం అందుకున్న క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ

- 14 ఏళ్ల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్
- ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు ప్రదానం
- అండర్-19 ప్రపంచకప్ కోసం భారత జట్టుతో చేరనున్న వైభవ్

2లో



## నేడు సీడబ్ల్యూసీ సమావేశం

- జీ రామ్ జీ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలపై చర్చించే అవకాశం
- దేశ రాజకీయ పరిస్థితులు, వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై కూడా..

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక విభాగం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) శనివారం భేటీ కానుంది. కేంద్ర ప్రభుత్వం

### ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్‌కు చెమటలు...

## మా అయ్య మొనగాడు



- కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయన్న కేటీఆర్
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగిపోతుందని ఎద్దేవా
- సంచులు మోసి పేమెంట్ కోటాలో రేవంత్ సీఎం అయ్యారంటూ విమర్శ
- మహిళలకు రూ.2500, తులం బంగారం హామీలు ఏమయ్యాయి? అంటూ నిలదీత
- కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతామన్న

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ నిర్వహించిన ఒక్క ప్రెస్ మీట్‌తోనే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని, అలాంటిది ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగి చనిపోతాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత దోసల అనిల్, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "మా అయ్య మొగోడు, తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆయన పేరు నేను బరాబర్ చెప్పుకుంటా" అని కేటీఆర్ అన్నారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ రెడ్డికి

2లో



## ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి

- వృద్ధ ప్రపంచంలో యువ దేశం మనదే: సీఎం
- ప్రపంచవ్యాప్తంగా 5 కోట్ల భారతీయులు
- తలసరి ఆదాయంలో మన వాళ్లే టాప్
- 2047 నాటికి ప్రపంచంలో నం.1 మనమే
- పిల్లలకు పురాణాల గురించి చెప్పాలి
- స్పైడర్‌మ్యాన్ కన్నా హనుమాన్ బలవంతుడు
- భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో సీఎం

2లో

తిరుపతి,: "భారతీయ కుటుంబ వ్యవస్థ అద్భుతమైనది. మన కుటుంబ విలువలు ప్రపంచంలో మరెక్కడా ఉండవు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం తిరుపతిలో విజ్ఞాన భారతి సంస్థ నిర్వహిస్తున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనాన్ని ఆయన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి జితేందర్ సింగ్‌తో కలసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు ప్రసంగిస్తూ, మన కుటుంబ వ్యవస్థ అందరికీ భద్రత కల్పించేలా ఉంటుందని కొనియాడారు. మన కుటుంబ విలువల పట్ల గర్విస్తున్నానన్నారు. "దేశంలో ఇప్పుడు జనాభాయే ఆస్తిగా మారింది. వృద్ధుల జనాభా పెరిగిపోయి పలు దేశాలు ఇబ్బందులు పడుతుండగా, భారత్‌లో మాత్రం "మన యువతకు, పిల్లలకు స్పైడర్ మ్యాన్, యువజనం అధికంగా ఉంది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సుమారు ఐదు కోట్ల మంది భారతీయులు ఉన్నారు. ఏ దేశంలోనైనా తలసరి ఆదాయం మనవారికే అధికంగా ఉంటోంది. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా

## అభివృద్ధి వదిలేసి బూతులు తిట్టుకుంటున్నారు

- తెలంగాణలో అభివృద్ధిపై చర్చ జరగడం లేదన్న బండి సంజయ్
- అధికార, ప్రతిపక్షాలు బూతుల పురాణం అందుకున్నాయని విమర్శ
- ప్రజలు పాలన కోరుకుంటే గలీజ్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణ
- ఉద్యోగాలు, పెట్టుబడులే రాష్ట్రావసరమన్న కేంద్ర సహాయ మంత్రి

తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా పక్కదారి పట్టిందని, అధికార, ప్రతిపక్ష పార్టీలు కేవలం బూతులు తిట్టుకోవడానికే పరిమితమయ్యాయని కేంద్ర సహాయ మంత్రి






## కేటీఆర్‌పై కాంగ్రెస్ ఫైర్

- సీఎం రేవంత్‌నుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై మండిపాటు
- తోలు తీస్తా అని మీ నాన్న అన్నందుకే మా సీఎం మాట్లాడారు
- మీడియాతో వేర్వేరు చోట్ల మల్లు రవి, చామల, ఆది శ్రీనివాస్, సత్యం, బల్మూరి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యా ఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ మండిపడ్డారు. ముఖ్యమంత్రిని చెప్పు తీసుకొని కొట్టాలని అనిపిస్తోందంటూ కేటీఆర్ మాట్లాడడా న్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్రావులు శుక్రవారం వేర్వేరు చోట్ల విలేక రులతో మాట్లాడుతూ కేటీఆర్‌పై ధ్వజమెత్తారు.



## ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్‌కు ఊరట

- పవన్ కల్యాణ్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ
- ఆయన పేరు, ఫొటో, వాయిస్‌ను వాణిజ్యపరంగా వాడొద్దని ఆదేశం
- ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలకు కీలక సూచనలు
- ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా కంటెంట్ సృష్టిపైనా ఆంక్షలు
- ఫ్యాన్ పేజీలకు మినహాయింపు... స్పష్టమైన డిస్‌క్లెయిమర్ తప్పనిసరి

# కేటీఆర్‌పై కాంగ్రెస్ ఫైర్

అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి బూతు పురాణాన్ని పరిచయం చేసిందే బీఆర్ఎస్ నేత లని ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్ వ్యాఖ్యానించారు. తోలు తీస్తానని కేసీఆర్ అనడం వల్లనే రేవంత్‌రెడ్డి స్పందించారని చెప్పా రు. 'అసెంబ్లీ, పార్లమెంట్, కంటోన్మెంట్, జూబ్లీ హిల్స్, సర్పంచ్ ఎన్నికల్లో మీకు ఇప్పటికే బుద్ధి చెప్పారు. మీరు తిట్లు ఆపకపోతే మా వైపు నుంచి కూడా రియాక్షన్ చూడాల్సి వస్తుంది. మాటకు మాట జవాబు ఇస్తాం'అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడిన మాటలు చూసి యావత్ తెలంగాణ ప్రజలు సిగ్గు పడుతున్నారని మేడిపల్లి సత్యం అన్నారు. అమెరికాలో చదివానని చెప్పుకునే ఆయన సంస్కారం ఇదేనా అని ప్రశ్నించారు. 'ఎన్నికల్లో ప్రజలు చావు దెబ్బ కొట్టారు. అయినా సిగ్గూ, శరం లేకుండా ముఖ్యమంత్రిపై అవాకులుచెవాకులు పేలుతు న్నారు. సీఎం రేవంత్‌పై కేటీఆర్ అన్న మాటలు వెనక్కి తీసుకోకపోతే ఆయన్ను తెలంగాణలో తిరగనీయం'అని సత్యం హెచ్చరించారు.

**ఇంకా సిగ్గురాలేదా: బల్మూరి**

కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్రావు తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డా రు. తెలంగాణ ప్రజలు చెప్పు లతో కొట్టినా, సిగ్గు లేకుండా కేటీఆర్ ఇంకా మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించారు. 'నీకు, మీ అయ్యకు సిగ్గూశరం ఉంటే తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలి. మా సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న పనులు చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలు నిన్ను, నీ అయ్య చెప్పులు అరిగేలా ఇప్పటికే కొట్టారు. మా ముఖ్యమంత్రి పైన ఇంకోసారి మాట్లాడితే సిరిసిల్లలో చెప్పుల దండ వేసి ఊరేగిస్తారు'అని వెంకట్ చెప్పారు.

**పిచ్చి ఆలోచనలు మానుకోవాలి: చామల**

కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నా రని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి మె రిట్ కోటాలో రాజకీయాల్లో గెలిచి సీఎం అయితే, కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటా లో రాజకీయాల్లోకి వచ్చాడని ఎద్దేవా చేశారు. ఎవ రిది ఏ కోటానో, ఎవరు ప్రజల పక్షం వహిస్తారో తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పారు.

**నోటికి పని చెప్పడం ప్రజాస్వామ్యం కాదు: మల్లు రవి**

తాము అనుకున్నట్టే రాజకీ యాలు నడవాలని.. లేదంటే ఇష్టమొచ్చినట్టు మాట్లాడతా మనే రీతిలో బీఆర్ఎస్ నేత లు వ్యవహరిస్తున్నారని నాగ ర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి అన్నారు. రాజకీయా లు హుందాగా నడపాలే కానీ, నోటికి పని చెప్పడం ప్రజాస్వామ్యం కాదని, ఇది రాజకీయా ల్లో మంచి పరిణామం కాదన్నారు. కేసీఆర్, కేటీ ఆర్‌లు పదేపదే సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టినా, ఆయ న సహనం వహించారని, అనుచిత వ్యాఖ్యలు చేసినా పట్టించుకోలేదని గుర్తు చేశారు.

# బాల పురస్కారం అందుకున్న క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ

బీహార్‌కు చెందిన 14 ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అరుదైన గౌరవాన్ని అందుకున్నాడు. క్రీడల విభాగంలో అతడు కనబరిచిన అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' వరించింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వైభవ్ ఈ పురస్కారాన్ని స్వీకరించాడు. ఈ పురస్కార ప్రదానోత్సవం కారణంగా, వైభవ్ ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. అంతకుముందు అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 190 పరుగులతో అద్భుత ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. అవార్డుల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉదయం 7 గంటలకే రాష్ట్రపతి భవన్‌కు హాజరు కావడంతో అతను మ్యాచ్ ఆడలేకపోయాడు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. పురస్కారాలు అందుకున్న చిన్నారులను అభినందించారు. "మీ విజయాలు దేశం మొత్తానికి స్ఫూర్తినిస్తాయి. మీ లాంటి ప్రతిభావంతుల వల్లే భారతదేశం ప్రపంచ వేదికపై వెలుగొందుతోంది" అని ఆమె అన్నారు. వైభవ్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన మరో 19 మంది చిన్నారులు కూడా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కాగా, వైభవ్ ఈ సీజన్‌లో విజయ్ హజారే ట్రోఫీలో ఆడే అవకాశం లేదు. జనవరి 15 నుంచి ప్రారంభం కానున్న అండర్-19 ప్రపంచకప్ కోసం సన్నద్ధమయ్యేందుకు అతడు త్వరలోనే భారత జట్టుతో చేరనున్నట్లు సమాచారం.

## అభివృద్ధి వదిలేసి బూతులు తిట్టుకుంటున్నారు

బండి సంజయ్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, జవాబుదారీతనం అనేవే లేకుండా పోయాయని, కేవలం వ్యక్తిగత దూషణలు తప్ప మరేమీ లేవని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అసభ్య పదజాలంతో పరస్పరం దూషించుకుంటున్నారు. పాలనలో చూపించడానికి ఏమీ లేనప్పుడే నాయకులు ఇలాంటి వ్యక్తిగత విమర్శలకు దిగుతారు. భాష గురించి నీతులు చెప్పే పార్టీలే ఇప్పుడు రాజ్యాంగ వేదికల నుంచి బూతులు మాట్లాడుతున్నాయి" అని అన్నారు. ప్రజలు సుపరిపాలన కోసం ఓటు వేస్తే, 2014 నుంచి రాష్ట్రంలో గలీజ్ రాజకీయాలు తప్ప మరేమీ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు కావాల్సింది ఉద్యోగాలు, పెట్టుబడులు, రైతులకు మద్దతు, మెరుగైన పట్టణ మౌలిక సదుపాయాలని, కానీ రోజూ అధికార, ప్రతిపక్షాల మధ్య తిట్ల పోటీలు కాదని బండి సంజయ్ హితవు పలికారు.

## ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్‌కు చెమటలు...

# మా అయ్య మొనగాడు

వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. "రేవంత్ అల్లుడు కూడా ఆంధ్ర వ్యక్తే కదా? ఆయన చిట్టినాయుడు కాదు, భీమవరం బుల్లోడు" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. సంచులు మోసి, జైలుకు వెళ్లి, పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు.దఎన్నికల హామీలను విస్మరించారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డిని "ఎనుముల రేవంత్ కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి" అని అభివర్ణించారు. కల్యాణలక్ష్మికి తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని సోనియా, ప్రియాంక గాంధీలపై ఒట్టువేసి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. హామీల గురించి ప్రశ్నిస్తే "గుడ్లు పీకి గోటీలు ఆడుతా", "లాగుల తొండలు ఇడుస్తా" అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష దారుణంగా ఉందని అన్నారు. తాను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లు పొల్లు తిట్టగలనని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించే బాధ్యత తమదేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కేసీఆర్ అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు.

# సిక్కుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

న్యూఢిల్లీ: సిక్కుల పదో మత గురువు గురు గోవింద్ సింగ్ వారసులు బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ దేశం కోసం మహోన్నత త్యాగం చేశారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ఆనాటి మొగల్ పాలకుల క్రూరత్వం, మతోన్మాదం, ఉగ్ర భావజాలానికి వ్యతిరేకంగా వారు చేసిన ప్రాణ త్యాగం భారతదేశ అసమాన ధైర్యసాహసాలు, వీరత్వం, శౌర్యానికి అత్యున్నత ప్రతీక అని ఉద్ఘాటించారు. గురు గోవింద్ సింగ్ వారసుల త్యాగాన్ని స్మరిస్తూ శుక్రవారం నిర్వహించిన 'వీర్ బాల్ దివస్'లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. పీడనకు వ్యతిరేకంగా ఇద్దరు యువరాజులు సాగించిన పోరాటాన్ని దేశం ఎప్పటికీ స్మరించుకుంటుందని అన్నారు. వారు మనకు గర్వకారణమని చెప్పారు. వయసు, ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా పోరాడుతూ దేశం కోసం ప్రాణాలు వదిలారని పేర్కొన్నారు. చిన్న వయసులోనే మొగల్ పాలకులకు ఎదురొడ్డి నిలిచారని తెలిపారు. బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్‌లను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ ఉండదని యువతకు ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. నిజాలను అణచివేశారు "సిక్కు యువరాజుల త్యాగాల గురించి దేశంలో ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలి. దురదృష్టవశాత్తూ ఆ పరిస్థితి కనిపించడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వలసవాద ఆలోచనావిధానం కొనసాగుతుండడం విచారకరం. వలసవాద మనస్తత్వానికి బ్రిటిష్ రాజకీయ నాయకుడు మెకాలే ఆద్యుడు. ఇప్పటికీ దాన్ని వదిలించుకోలేకపోతున్నాం. దశాబ్దాలపాటు నిజాలను అణచివేశారు. బ్రిటిష్ కాలంనాటి ఆలోచనా విధానం నుంచి విముక్తి పొందాలన్నదే మన అసలైన సంకల్పం. భారతీయుల ధైర్య సాహసాలు, త్యాగాలు ఇకపై అణచివేతకు గురికాకూడదు. వారి గురించి అందరూ తెలుసుకోవాలి. వాస్తవాలను గ్రహించాలి. మెకాలే కుట్రకు 2035 నాటికి 200 ఏళ్లు పూర్తవుతాయి. మరో పదేళ్లలో వలసవాద మనస్తత్వం నుంచి పూర్తిగా విముక్తి చెందాలి. అదే మన లక్ష్యం. అప్పుడు మనం స్వదేశీ సంప్రదాయాలు, సంస్కృతులను గర్వకారణంగా భావిస్తాం. 'స్వయం సమృద్ధి'మార్గంలో ముందుకు పయనిస్తాం" అని మోదీ అన్నారు. జెన్ జెడ్ (1997 నుంచి 2021 మధ్య జన్మించినవారు), జెన్ అల్ఫా(2010 నుంచి 2025 మధ్య జన్మించినవారు) భుజస్కందాలపై పెద్ద బాధ్యత ఉంది. 'వికసిత్ భారత్'అనే లక్ష్య సాధన దిశగా దేశాన్ని ముందుకు నడిపించాలి. వారి నైపుణ్యాన్ని, విశ్వాసాన్ని అర్థం చేసుకున్నా. వారిపై నాకు సంపూర్ణంగా నమ్మకంగా ఉంది. వలసవాద మనస్తత్వాన్ని వదిలించుకుంటే మన భాషల వైవిధ్యమే మనకు బలంగా మారుతుంది. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో 160 మంది ఎంపీలు వారి మాతృభాషలో ప్రసంగించారు. తమిళం, మరాఠీ, బంగ్లా వంటి భాషల్లో ప్రసంగాలు సాగాయి. వేర్వేరు కీలక రంగాల్లో అద్భుతమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించినవారికి ప్రతిఏటా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలు అందజేస్తున్నాం, ఈ ఏడాది 20 మందికి ప్రదానం చేశాం"అని ప్రధానమంత్రి మోదీ చెప్పారు.

# ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి


తగ్గుముఖం పడుతోంది. కానీ, భారత్‌లో మాత్రం 14.8 శాతం పెరిగింది." అని చంద్రబాబు తెలిపారు. మానవ వనరుల లోటును పూడ్చుకోవడానికి దేశంలో ప్రతి జంటా ముగ్గురు పిల్లల్ని కనాలన్నారు. బ్యాట్ మ్యాన్‌లకు బదులుగా మన పురాణ పురుషుల గురించి చెప్పాలి. స్పైడర్ మ్యాన్ కంటే హనుమంతుడు బలవంతుడు. బ్యాట్‌మ్యాన్ కంటే అర్జునుడు గొప్ప యోధుడు. హాలీవుడ్ హీరోల కంటే మన పురాణ పురుషులు గొప్పవారు. ఈ విషయాలు పిల్లలకు చెప్పాల్సిన అవసరం ఉంది. అలాగే కృష్ణుడి మహిమల గురించి, శివుడి మహత్తుల గురించి, రాముడికి మించిన రాజు లేడనే దాని గురించి చెప్పాల్సి ఉంది. హాలీవుడ్ సినిమా అవతార్ కంటే కూడా మహాభారతం, రామాయణం చాలా గొప్పవని చెప్పాలి. అదే సమయంలో బకాసురుడు, కంసరాజు వంటి వారి గురించి కూడా చెప్పాలి. సమాజంలో మంచి చెడుల వ్యత్యాసం తెలియాలంటే ఇవన్నీ చెప్పాలి." "జ్ఞానం, విజ్ఞానం మన దేశానికి కొత్త కావు. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిపరిఢవిల్లింది. 4500 ఏళ్లకు ముందే విలసిల్లిన హరప్పా, మొహంజదారో నాగరికతలు, అప్పట్లోనే మన అర్బన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ పాటవాలను చాటి చెప్పాయి. 2900 ఏళ్ల క్రితమే ఇక్కడ యోగను ఆచరించాం. ఇప్పుడు 150 దేశాలు యోగాను ఆచరిస్తున్నాయి. 2600ఏళ్ల మునుపే ఆయుర్వేదం ద్వారా వైద్యసేవలు అందించాం. నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసుకుని ఆధునిక విద్యను అందించాం. సున్నాను కనుగొన్నదీ, చదరంగం క్రీడను ప్రపంచానికి అందించిందీ భారతీయులే. ఖగోళ శాస్త్రంలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరకుడు, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడు వంటి గొప్పవారంతా ఇక్కడి వారే. 2వేల ఏళ్ల వెనక్కి వెళితే ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలుగా పరిగణిస్తున్న అమెరికా, జపాన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ వంటివి ఎంతో వెనుకబడి ఉన్నాయి. అప్పట్లోనే మన దేశ జీడీపీ ప్రపంచ జీడీపీలో 40శాతం ఉండేది. నాలెడ్జి ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్‌గానే ఉండేది. కానీ వలస పాలన, మన ఆర్థిక విధానాల కారణంగా వెనుకబడ్డాం. 1991లో ఆర్థిక సంస్కరణలు మొదలవ్వగానే మనం అందిపుచ్చుకున్నాం." "మాజీ ప్రధాని వాజపేయి తెచ్చిన సంస్కరణలతో దేశాభివృద్ధికి బలమైన పునాదులు పడ్డాయి. ఇప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మనం బలంగా ఉన్నాం. ప్రపంచంలో పేరున్న ఐటీ కంపెనీలకు భారతీయులే సార?థ్యం వహిస్తున్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది. రాబోయే అనేక శతాబ్దాల పాటు భవిష్యత్తు భారత్‌దే. ఆ దిశగా మోదీ స్థిరమైన ప్రభుత్వంతో పాటు, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వంటి వ్యక్తులు తగిన వేదిక రూపొందిస్తున్నారు. ఈ సమయంలోనే సమాజంలో పేద, ధనిక మధ్య అంతరాలు తగ్గే విధంగా వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదిక. సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ కృషి చేస్తున్నారు." అని చంద్రబాబు అన్నారు. క్వాంటం కంప్యూటింగ్, ఏఐ వంటి వాటితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే ఏపీ నుంచి క్వాంటమ్ కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణకు ఊరట

టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిగత గుర్తింపులను ఎలాంటి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకుండా పలు ఆన్‌లైన్ సంస్థలు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్లపై మధ్యంతర ఉత్తర్వులు (యాడ్-ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసింది. తన వ్యక్తిగత, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) భంగం కలుగుతోందని ఆరోపిస్తూ పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ ఎక్స్‌పార్టీ ఆదేశాలు ఇచ్చింది. మూడు దశాబ్దాలుగా సినీ, రాజకీయ రంగాల్లో ఉన్న పవన్ కల్యాణ్‌కు గణనీయమైన వాణిజ్య బ్రాండ్ విలువ ఉందని, ఆయన వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. పలు సంస్థలు పవన్ కల్యాణ్ అనుమతి లేకుండా ఆయన ఫొటోలతో టీ-షర్టులు, కప్పులు, పోస్టర్లు వంటివి అమ్ముతున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా ఆయన గొంతు, ఫొటోలను వాడుతున్నారని, సోషల్ మీడియాలో ఫేక్ పేజీలు నిర్వహిస్తున్నారని పవన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల పవన్‌కు పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ-కామర్స్ వేదికల నుంచి అలాంటి ఉత్పత్తులను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. వాటిని అమ్ముతున్న విక్రయదారుల కేవైసీ వివరాలను పిటిషనర్‌కు అందించాలని సూచించింది. పవన్ పేరును దుర్వినియోగం చేస్తున్న వెబ్‌సైట్ లింకులను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే, ఫ్యాన్ పేజీలకు మాత్రం కొన్ని షరతులతో మినహాయింపు ఇచ్చింది. అవి 'ఫ్యాన్ పేజీ' అని స్పష్టమైన డిస్‌క్లెయిమర్ ఇవ్వాలని, లేనిపక్షంలో వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసింది.

# నేడు సీడబ్ల్యూసీ సమావేశం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (వీబీ జీ రామ్ జీ) పేరుతో తెచ్చిన కొత్త చట్టంతో పాటు దేశ రాజకీయ పరిస్థితులపై చర్చించనుంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగే ఈ భేటీకి అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలతో పాటు అన్ని రాష్ట్రాల పీసీసీల అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, పార్టీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం కావడంతో అక్కడి వైఫల్యాలపైనా చర్చించే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది జరుగనున్న పశ్చిమబెంగాల్, అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ వ్యూహాన్ని సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉందని నేతలు చెబుతున్నారు. ఆయా రాష్ట్రాల్లో స్థానిక పార్టీలతో పొత్తుల అంశంపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాలు ఇటీవల వెల్లడైన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను భేటీలో విశ్లేంచనున్నారు. దీంతో పాటే యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన నరేగా పథాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్తగా తెచ్చి జీ రామ్ జీ చట్టాన్ని అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో, దీనిపై. దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలపై భేటీలో చర్చించనున్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. నిరసనలపై రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి సభ్యుల నుంచి ప్రతిపాదనలు కోరనున్నట్లు తెలిసింది. కొత్త చట్టంపై కేంద్రప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో సీడబ్ల్యూసీ తీసుకునే కార్యాచరణ కీలకం కానుంది. ఈ భేటీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు దామోదర రాజనర్సింహా ఢిల్లీకి చేరుకున్నారు.



# ఉగ్రదాడులను ఎదుర్కొనేందుకు ఏటీఎస్.. యాంటీ టెర్రర్ గ్రిడ్

న్యూఢిల్లీ: దేశంలోని పోలీసు వ్యవస్థ కోసం ఏటీఎస్(అప్లికెంట్ ట్రాకింగ్ సిస్టమ్)ను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. అదేవిధంగా, యాంటీ టెర్రర్ గ్రిడ్‌ను కూడా అందుబాటులోకి తేవడం ద్వారా ఉగ్రదాడులను ప్రతి స్థాయిలోనూ ఉమ్మడిగా వేగంగా, సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలవుతుందని చెప్పారు. 'వ్యవస్థీకృత నేరాలపై 360%-% డిగ్రీల దాడి'అనే కొత్త పథకాన్ని త్వరలో ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. టెర్రర్ పాలసీకి ఇది అత్యంత కీలకంగ మారనుందని ఆయన వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం మొదలైన రెండు రోజుల యాంటీ టెర్రరిజమ్ కాన్ఫరెన్స్%-%2025లో మంత్రి అమిత్ షా ప్రసంగించారు. 'బలవంతంగా డబ్బు వసూలు చేయడమనే ఏకైక లక్ష్యంతో వ్యవస్థీకృత నేరగాళ్ల ముఠాలు ఏర్పడుతాయి. వాటి నేతలు విదేశాలకు పారిపోయి, అక్కడే స్థిరపడిపోయాక.. ఇక్కడుండే నెట్‌వర్క్ ఉగ్ర గ్రూపుల ఆధీనంలోకి వెళ్లిపోతున్నాయి. అటు తర్వాత, ఆ నెట్‌వర్క్ ఉగ్రవాదం వేళ్లూనుకునేందుకు దోహదపడుతోంది'అని అమిత్ షా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఆర్గనైజ్డ్ క్రైం నెట్‌వర్క్ డేటాబేస్, వెపన్స్ డేటా బేస్ ఫర్ లాస్ట్, లూటెడ్ అండ్ రికవరీ ఆరమ్స్‌కు సంబంధించిన రెండు డేటాబేస్‌లను ఆయన ప్రారంభించారు. జాతీయ దర్యాప్తు విభాగం(ఎన్ఐఏ) రూపొందించిన ఈ డేటాబేస్‌లను దేశవ్యాప్తంగా ఉన్న భద్రతా విభాగాలు ఉపయోగించుకునేందుకు వీలుందన్నారు. వీటితోపాటు ఉగ్రవాదులు, నేరగాళ్లకు సంబంధించిన డేటాబేస్‌లను కూడా రూపొందించాలని సూచించారు.

## 'హెచ్%-%1బీ' కష్టాలపై అమెరికాతో చర్చిస్తాం

న్యూఢిల్లీ: హెచ్%-%1బీ వీసా ఇంటర్వ్యూలు హఠాత్తుగా వాయిదా పడడం, తద్వారా అమెరికా ప్రయాణాలు ఆగిపోవడం పట్ల భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తంచేసింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెలలో జరగాల్సిన ఇంటర్వ్యూలు నాలుగైదు నెలలపాటు వాయిదా పడ్డాయి. వేలాది మంది భారతీయుల ఇబ్బందులకు గురవుతున్నారు. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, వారు చేసిన పోస్టులను నిశితంగా పరిశీలించడానికి వీలుగా ఇంటర్వ్యూలను వాయిదా వేస్తూ అమెరికా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత వారం జరగాల్సిన ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది మే నెల దాకా వాయిదా వేస్తున్నట్లు దరఖాస్తుదారులకు అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారుల నుంచి ఈ%-%మెయిల్ సందేశాలు రావడం గమనార్హం. దాంతో వారంతా గగ్గోలు పెడుతున్నారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ శుక్రవారం స్పందించారు. దరఖాస్తుదారుల కష్టాలను అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా సంప్రదింపులు జరుపుతామని వివరించారు.

## శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి




కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ లో శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి గిరివర్ధన్ రెడ్డి వారితో పాటు కలిసి గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవరావు, జనసేన పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ నందగిరి సతీష్ కుమార్, భరత్ సింహారెడ్డి, ఎమ్ ఎస్ వాసు, గరిగే శేఖర్, కమలాకర్ ,కస్తూరి బలరాజ్, పరుష శ్రీనివాస్ యాదవ్ , ఆంజనేయులు, రవికాంత్, రంగారావు, వీరబాబు ,సత్య రామకృష్ణ, రాంబాబు, రవి పులి యువ నాయకులు రావుల పృథ్వి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ ,రచ్చ చక్రధర్, సుంకారి సాయి ప్రతాప్, తెలంగాణ సాయి, రావుల రిషింద్ర సాగర్, గౌరీశెట్టి శివ, రంగారావు, మూర్తి, గద్దమీది భరత్ కుమార్, పాలవలస రవి కుమార్, సాయన్న మహేష్, వెంకటేష్, సత్యనారాయణ, నరేష్ గౌడ్, నారాయణ చౌదరి, బాబి, మధుబాబు, మంజునాథ్,శివ నాయక్ శ్రీకృష్ణదేవరాయ కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యువ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.



## వంగవీటి మోహన రంగ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.. మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు బోనం నాయుడు, లచ్చిబాబు, రాఘవేంద్ర ప్రసాద్, పవన్, ప్రసాద్, చిన్న రాంబాబు, వెంకట్రావు, రమణ, సత్యనారాయణ, చంటి, నరేంద్ర మరియు కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రెడిటేషన్ల జీవో 252 పై నేడు జర్నలిస్టు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



హైదరాబాద్, డిసెంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 ను సవరించాలని కోరుతూ... ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో "రౌండ్ టేబుల్ సమావేశం" జరుగుతుందని జేఏసీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈ సమావేశంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత మొన్న ఆగమేఘాల మీద జారీ చేసిన జీవో 252 లో పేర్కొన్న నిబంధనలు అత్యంత ప్రమాదకరంగా, జర్నలిస్టులకు నష్టదాయకంగా ఉన్నాయని, జర్నలిస్టులను కూడా విభజించి పాలించే ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుందని అన్నారు. జర్నలిస్టు అన్న పదానికి అర్థం తెలియని విధంగా ఫీల్డ్ జర్నలిస్టులను, డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ జీవో జారీ చేయడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈనెల 27న జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో జీవో 252 లోపాలపై చర్చించి ఐక్య కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు.

## నేడు హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా నామినేషన్ వేయనున్న భూరం శంకర్



హైదరాబాద్, డిసెంబర్ 26: తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30వ తేదీన జరుగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. బార్ కౌన్సిల్ సభ్యునిగా తన మద్దతుదారులతో కలిసి శనివారం హైకోర్టు బార్ కౌన్సిల్ కార్యదర్శి కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు హైకోర్టు అడ్వొకేట్ భూరం శంకర్ తెలిపారు. భూరం శంకర్ గత ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేశారు.

## దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత పుట్టినరోజు సంబరాలు



జుబ్లీహిల్స్ 26 డిసెంబర్ : దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణిమాగంటి సునీత గారి పుట్టినరోజు సందర్భంగా శ్రీనగర్ కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో వారికి పుష్ప గుచ్చం అందించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించిన రహమత్ నగర్ డివిజన్ హెచ్ఎఫ్ నగర్ బస్తి అధ్యక్షుడు అబ్దుల్ గని మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మహోన్నత యోధుడు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(వాయిస్ టుడే): పేదలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి విశేషమైన కృషిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న వంగవీటి మోహన రంగా సేవలు మరువలేనివని గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ సాయి అన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ ఉషా ముళ్ళపూడి సమీపంలో రంగా సెంటర్ లో చవంగవీటిమోహన్ రంగా విగ్రహానికి సీనియర్ నాయకులు తెలంగాణ సాయి పూలమాల వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, నవీన్, నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్లో హిందువల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన కొవ్వొత్తులతో నిరసన

హైదరాబాద్,డిసెంబర్ 26: బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువుల పట్ల అవలంభిస్తున్న చర్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాధాలు చేశారు. హిందువుల మధ్య ఐక్యత కోసం పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ దురాగతాలకు వ్యతిరేకంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంగ్లాదేశ్ జెండాలను దహనం చేశారు. బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలను తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు మౌనంగా ఉండటాన్ని వారు ప్రశ్నించారు. హిందువుల జీవితాలను, హక్కులను కాపాడటానికి పాకిస్తాన్ పై తీసుకున్న చర్య మాదిరగానే బంగ్లాదేశ్ పై కూడా బలమైన నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత ఓంప్రకాష్ బిస్వా, మనోజ్ మొగల్గిద్ది, రామేశ్వర్ మిశ్రా, సంజయ్ దయామా, నరేష్, రవీందర్, ప్రియా, బజరంగ్ సేన ప్రతినిధులు పాల్గొన్నారు.



## వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ డిసెంబర్26(వాయిస్ టుడే): మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి భూపతి రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్ 'ఏ' బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వేం నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రభుత్వ విధానాలకు సలహాదారుగా అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

## వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ డిసెంబర్26( వాయిస్ టుడే) : ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర నూతన చట్టాలు కార్మిక వ్యతిరేకం

### సీఐటీయూ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన

నాచారం (వాయిస్ టుడే):కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ఆర్ఈజీఏ, నూతన విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్స్, శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శు క్రవారం సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ కన్వీనర్ పి. గణేష్ నేతృత్వంలో కమలానగర్ సీఐటీయూ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పనిగంటలు విధించే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

మేడ్చల్ జిల్లా సీఐటీయూ మాజీ అధ్యక్షుడు కోమటి రవి మాట్లాడుతూ.. నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతి ఒప్పందం వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీవీ సత్యనారాయణ, ఉన్నికృష్ణ, వెంకట్, మణికంఠ, సంతోష్, షరీఫ్, సఫియా, శ్రీనివాస్, శ్రీనివాసరావు, దుర్గయ్య, శివన్నారాయణ, యాదగిరిరావు, కొండల్ రెడ్డి, రవిశంకర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'తెలంగాణ గిరిజన క్షేత్రాలు – జాతర' పుస్తకావిష్కరణ




హైదరాబాద్ డిసెంబర్ 26: హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్భంగా కొంపల్లి వెంకట్ గౌడ్ వేదికపై "తెలంగాణ గిరిజన క్షేత్రాలు %-% జాతర" అనే పుస్తకాన్ని శ్రీ సేడం అర్జు మాస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. దక్కన్ ల్యాండ్ పత్రిక సంపాదకులు వేద కుమార్ మణికొండ సభకు అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులు వేద కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ గిరిజన క్షేత్రాలను చక్కని ఉదాహరణలతో పరిచయం చేస్తూ, పుస్తక రచయిత డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ పరిశోధనా నైపుణ్యం, పుస్తకంలోని అంశాల ప్రాధాన్యతను వివరించారు.

పుస్తక రచయిత డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. నాగోబా జాతర ఎంతో ప్రసిద్ధమైనదిగా భావించబడుతుందని, అక్కడ అనేక గిరిజన సంప్రదాయాలు సమ్మేళనంగా కనిపిస్తాయని తెలిపారు. నిజాం కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నాగోబా జాతరను సమ్మక్క%-%సారలమ్మ జాతరతో పోల్చి, గిరిజన జాతుల సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానాన్ని ఈ జాతరలు స్పష్టంగా ప్రతిబింబిస్తాయని అన్నారు. పుస్తక రచనలో డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ అనేక జాగ్రత్తలు తీసుకుంటూ, లోతైన అధ్యయనంతో రచన చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ బట్టు రమేష్ గిరిజన తెగల ప్రజల జీవన విధానాలు, సామాజిక ఆచారాలను వివరించారు. ప్రధాన అతిథి శ్రీ సేడం అర్జు మాట్లాడుతూ.. డాక్టర్ ధ్యావనపల్లి సత్యనారాయణ గిరిజన జాతులు, గోండులు, ఆదివాసీ తెగల జీవన విధానాన్ని తెలంగాణ గిరిజన క్షేత్రాల సందర్శనల ద్వారా సమగ్రంగా అధ్యయనం చేసి, జాతరల విశిష్టతలను అద్భుతంగా వివరించారని ప్రశంసించారు. ధర్మ, అర్థ, కామ, మోక్ష భావనలతో పాటు భూమి ప్రాధాన్యత, ప్రకృతి విశిష్టతలను ఈ పుస్తకంలో స్పష్టంగా వివరించారని తెలిపారు. గోండు గిరిజన తెగల దర్బారుల రూపాలు, వంశ పరంపరలు, నాగోబా మరియు దంతన్పల్లి భీమన్నకు సంబంధించిన అంశాలను సమగ్రంగా ప్రస్తావించిన తీరు ఎంతో విలువైనదిగా పేర్కొన్నారు.

ముఖ్యఅతిథి ప్రొఫెసర్ హరినాథ్ మాట్లాడుతూ.. గిరిజన తెగల ఆదివాసీ సంస్కృతుల పై పుస్తకాలు రావడం చాలా అభినందనీయం. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, శరత్ బాబు, ప్రభాకర్, రాపోలు సుదర్శన్, జూగాష్ విలి,విజయ కుమార్, వినాయక్ రెడ్డి, సుమిద, డా. రాణి ప్రసాద్, సయ్యద్ ఖైజర్, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం 27 డిసెంబరు 2025



## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో వుండాలి

### – ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చిలుక నగర్ శివాలయం లో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నూతనంగా నిర్మాణంలో ఉన్న శివాలయనికి తన వంతు పూర్తి సహకారం ఉంటదని నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు. కార్యక్రమంలో గురు స్వాములు దాసరి కృష్ణ, అమృత రావు, సుబ్బారావు, వాసు, గణేష్, బూర్గుల రమేష్ గౌడ్ గురుస్వాములు మరియు చిల్కానగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్కానగర్ వాసులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, వజ్రష్ యాదవ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఏమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కుత్బుల్లాపూర్,కూకట్పల్లి నియోజకవర్గాల ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి,బండి రమేష్,టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసకు నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- బంగ్లాదేశ్ దేశంలో నిరపరాధ హిందువులపై జరుగుతున్న హత్యలు, దాడులు,ఆలయాల విధ్వంసం,మహిళలపై అత్యాచారాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ రోజు చిలుకానగర్ లో బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా బంగ్లాదేశ్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. హిందువులపై జరుగుతున్న ఈ అమానుష దాడులు మానవ హక్కుల ఉల్లంఘనకు నిదర్శనమని, ప్రపంచ సమాజం వెంటనే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు.

వక్తలు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులుగా జీవించడం నేరంగా మారిందని,దేవాలయాలు ధ్వంసం చేయడం, ఇళ్లను తగలబెట్టడం, మహిళలపై దాడులు జరగడం అత్యంత దుర్మార్గమైన చర్యలని తీవ్రంగా ఖండించారు. ఈ దాడులు కొనసాగితే హిందూ సమాజం మౌనంగా ఉండదని హెచ్చరించారు.అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, ఐక్యరాజ్యసమితి తక్షణమే స్పందించి బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, అక్కడి హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ "ఇది రాజకీయ అంశం కాదు, ఇది మానవత్వానికి సంబంధించిన పోరాటం. హిందువులపై జరుగుతున్న దాడులను ఇకపై సహించేది లేదు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సతీష్ సీనియర్ నాయకులు , మహంకాళి లక్ష్మణ్,సంగీ స్వామి యాదవ్,షామీర్పేట్ చంద్రయ్య,పుప్పాల వెంకటేశ్వర్లు,అలే నరేంద్ర,రామరాజు యాదవ్,రామచందర్, ఎల్లగోని ప్రకాష్ గౌడ్,రాజు,నవీన్ యాదవ్ లతో పాటు పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(వాయిస్ టుడే): ఎస్ సి రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తాం. మహా ఎమ్ ఆర్ పి ఎస్ యువ నాయకులు బి ఎస్ ఆర్ నాన్నిజనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలి మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్ రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం అయ్యింది.

జగద్గిరిగుట్ట 126 డివిజన్ ముక్దుం నగర్ సాయి బాబా ఫంక్షన్ హాల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర యువ నాయకులు బి ఎస్ ఆర్ నాని మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని, వార్డుల డెలిమిటేషన్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ గా ప్రభుత్వాన్ని కోరారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు.

– 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు కిషన్ రావ్ డిమాండ్ చేశారు. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు.

అనుమకొండ ప్రేమ కుమార్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు.

కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు, ముత్యపాగ నర్సింగరావు మాట్లాడుతు రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్, హైదరాబాద్ కమిషనర్,అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు కలిసి మన కుత్బుల్లాపూర్ లో రిజర్వేషన్ల సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు.

– జి ఎచ్ ఏం సి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు ఈ లక్ష్య సాధన కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ సాధన కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎస్ సి సెల్ నాయకులు కె చెన్నయ్య తెలిపారు. ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహా ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు అశోక్వరవలి నరేష్, సి ఎచ్ దాసు, రామచందర్, కుమార స్వామి, తలారి చైతన్య, సీనియర్ దళిత నాయకులు జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడు పి. గణేష్, నరేష్, రవీందర్,సుమారు 50 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.



## వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుక ల్లో భాగంగా వృద్ధాశ్రమంలో పండ్లు బ్రేడ్స్ పంపిణీ

### – కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ముదిరాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిధి ) :- ప్రభుత్వ ప్రధాన సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు బ్రేడ్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ముదిరాజ్ పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అనాధ ఆశ్రమం వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ బ్రెడ్ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిట్టల బాలరాజు మాట్లాడుతూ ప్రియతమ నాయకులు వేం నరేందర్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కార దిశగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయడానికి గ్రామస్థాయిలో ప్రత్యక్షంగా ప్రజలతో మమేకం అవుతూ కాంగ్రెస్ పార్టీని అన్ని జిల్లాలలో సమన్వయం పరుస్తూ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు సమస్యలు వివరించిన సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా మహిళలకు ఉచితంగా ప్రీ బస్సు, 200 యూనిట్స్ కరెంట్,రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు సన్నబియ్యం ప్రజా పాలనలో అందిస్తున్న ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్న ప్రభుత్వం మన ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కొరకు ఉచిత వైద్యం 10 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్లు ఖాలి స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేస్తున్న నాయకుడుగా రాబోయే రోజుల్లో మరెన్నో పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వేం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డా కూర్ ప్రకాష్, జిల్లా కార్యదర్శి సేవాదళ్ నల్లమాస రవి, బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి బత్తిని జితేందర్, ఆంజనేయులు శ్రీనివాస్, రాజశేఖర్, సురేందర్ రాజు గౌడ్, అంకం రాజేష్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభను విజయవంతం చేయాలి

### భువనగిరిలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి) :- ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే ముదిరాజ్ సర్పంచ్ల సన్మాన సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు పిట్టల అశోక్, పిట్టల బాలరాజు, గుర్రాల శివ నాగేందర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి క్లబ్ ఆవరణలో సన్మాన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజులు హాజరవుతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులు సన్మాన సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, ఉదుత భాస్కర్, ఎనబోయిన జాంగిర్, బోయిని బాలయ్య,చాగంటి నరసింహ, బిస్కుంట సత్యనారాయణ, దిడ్డికాడి భగత్, గుర్రాల మల్లేష్, డొప్ప వెంకటేష్, జిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి కొండపైన భక్తుల రద్దీ



యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి పోటెత్తారు సెలవుల దినం కావడంతో జన సంద్రంగా మారిన యాదగిరి కొండ లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకోవడానికి ఉదయం నుండి రాత్రి దాదాపు 10 గంటల వరకు భక్తులు అధిక సంఖ్యలో వేచి ఉన్నారు. సుమారు నాలుగు గంటల సమయం ఉచిత దర్శనానికి 150 లైన్ రెండు మూడు గంటల సమయం పట్టింది కొండకింద కార్లకి క్యూ లైన్ కోనేరు దగ్గర తలనీలాల దగ్గర బస్టాండ్ లో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకి పాత్రులయ్యారు భక్తులు....









స్థానిక 30వ వార్డు పహడినగర్ లో ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాల వద్ద తాను కౌన్సిలర్ గా ఉన్నప్పుడు సి.డి.ఎఫ్( సిడిఎఫ్) కాన్సెన్సీ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా ఐదు బోర్లు వేయించడం జరిగిందని, అందులో ఉర్దూ స్కూల్ వద్ద వేయించిన బోరు ద్వారా స్కూల్ వద్ద నుండి యూసుఫ్ సెట్ బట్టల కారకాన దాకా లైన్ వేయించి,5 బోర్లు,నల్లాలు వేయించడం జరిగిందని,మాజీ కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్నారు.మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి ఇట్టి పనులను చేయించడం జరిగిందని, వారికి వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

– మండవ శ్రీశైలం, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.

# మరో 9 గిన్నిస్ రికార్డులు లక్ష్యంగా..

## చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న గీతం పూర్వ విద్యార్థిని శివాలి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మరో తొమ్మిది గిన్నిస్ వరల్డ్ రికార్డులతో చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో గీతం పూర్వ విద్యార్థిని (2016–20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ ముందుకు సాగుతోంది. తన తల్లి కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి కళా ప్రదర్శనను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసింది.

ఈ రికార్డు ప్రయత్నాలలో భాగంగా, ఓరిగామి కుక్కలు (3,500), టోపీలు (1,600), ఎలుగుబంట్లు (2,500), పైన్ ఆకులు (3,900), ఎక్స్ కవేటర్లు (3,500), డాల్ఫిన్లు (2,500), పేపర్ సర్ఫ్ డిజైన్లు (3,100), క్విల్డ్ ఏంజెల్స్ (3,500), క్విల్డ్ బొమ్మలు (2,700) అతి పెద్ద ప్రదర్శనను గీతంలో ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలన్నింటికీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపి, పరిశీలన తరువాత వారు అధికారక ఫలితాలను వెల్లడిస్తారు.

శివాలి జోహ్రి శ్రీవాస్తవ ఇప్పటికే 21 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌తో పేపర్ ఆర్ట్ ప్రపంచంలో ఒక ప్రసిద్ధ పేరు సాధించి, భారతదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ వరల్డ్ రికార్డులను కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు. ఆమె సాధించిన విజయాలలో వేలకొద్దీ చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఓరిగామి జంతువులు, వాహనాలు, పక్షులు, ఆకులు, అలంకాల రూపాల రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలు ఉన్నాయి. ఇవి అసాధారణమైన ఖచ్చితత్వం, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. శివాలి గిన్నిస్ రికార్డులతో పాటు 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 15 యూనిక్ వరల్డ్ రికార్డులను సాధించింది. ఇవి ఓరిగామి, క్విల్లింగ్ కళలో ఆమె అసాధారణ ప్రతిభ, పట్టుదలను ఎలుగెత్తి చాటుతున్నాయి.

గీతం ఉన్నతాధికారులు– హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, వివిధ విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు శివాలి ఈ కొత్త ప్రపంచ మైలురాళ్లను సాధించాలని అభిలషిస్తున్నారు.



## యాదగిరిగుట్టలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు....



## హెూల్సేల్ ఐస్ క్రీమ్ పార్లర్‌ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి , నల్లకుంట కార్పొరేటర్ అమృత

హైదరాబాద్ : డిసెంబర్ 26బీ(వాయిస్ టూ డే): సిటీలో ఐస్ క్రీమ్ పార్లర్స్ కూడా సీజనల్ ఫ్లైవర్స్ ను లాంచ్ చేస్తున్నాయి. కొత్త కొత్త ఫ్లైవర్స్‌తో అంబర్పేట్ శివం రోడ్ లో మిల్కీమిస్ట్ ఐస్ క్రీమ్ పార్లర్ ను అర్బన్ బైట్స్ ఎంటర్ప్రైజెస్ పేరుతో హెూల్సేల్ ఐస్ క్రీమ్ పార్లర్ ను స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి నల్లకుంట కార్పొరేటర్అమృత తో కలిసి ఆమె ప్రారంభించారు. చుట్టుపక్కల ఉన్న పది కిలోమీటర్ల మేర ఐస్ క్రీమ్ పార్లర్లకు హెూల్సేల్‌గా ఇక్కడి నుంచి సప్లై చేస్తామని షాపు యజమానులు షేక్ ఇబ్రహీం, షేక్ ఇమామ్ లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ఐస్ పార్లన్ను సందర్శించి కొత్త ఫ్లేవర్లను టేస్ట్ చేయాలని నిర్వాహకులు కోరారు. మారుతున్న ట్రెండ్స్ కు తగ్గట్టుగా ఫుడ్ హ్యాబిట్స్ లోను చేంజెస్ వస్తున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని కొత్త రకం ఫ్లేవర్స్ ఐస్ క్రీమ్ ను అందిస్తున్నట్టు షాప్ యజమాని తెలిపారు. స్పెషల్ గా ఫ్రెష్ ఫ్రూట్ ఐస్ క్రీమ్, చాక్లెట్ ఫ్లేవర్, మ్యాంగో ఐస్ క్రీం సీజనల్ ఐస్ క్రీమ్స్, ఇలా పలు ఐస్ క్రీమ్ ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి, అలాగే డ్రై ఫ్రూట్స్ ఐస్ క్రీమ్ ని స్పెషల్ గా అందిస్తున్నారు. హెల్త్ కాన్సెన్స్ లో భాగంగా సీజనల్ ఫ్రూట్,ఐస్ క్రీమ్స్ కి బాగా డిమాండ్ పెరిగిందని తెలిపారు.

## కూకట్‌పల్లిలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి

### ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, డిసెంబర్ 26(వాయిస్ టుడే): స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా కెపిహెచ్ బి టెంపుల్ బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా,మోటేపల్లి భరత్ కుమార్, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్, పులి మురళి, బొట్టు విష్ణు, పాతూరి గోపి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, , వలవల నాయుడు, భవాని, తులసి రెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు

కూకట్ పల్లి, డిసెంబర్ 26(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు కాంతారావు, జనసేన కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తో పాటు పలువురు జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు,ప్రముఖ రాజకీయ నాయకులు, కళాకారులు హాజరై రంగా కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా త్యాగం, సేవాభావం మరియు ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రంగా ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన తెలిపారు.

## పేద ప్రజలకు సేవ చేయడంలో వంగవీటి రంగా ముందు వరుసలో ఉంటాడు

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, డిసెంబర్ 26(వాయిస్ టుడే): బడుగు బలహీనవర్గాల ప్రజలకు అవసరమైన సహాయం చేసేందుకు వంగవీటి రంగా ఎప్పుడూ ముందుండేవారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. రంగా వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేస్తూ అండగా ఉండే రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మన పార్టీ నాయకులు ముందుకు సాగాలని రమేష్ పిలుపునిచ్చారు. రంగా ఒక కులానికో వర్గానికో మాత్రమే నాయకుడిగా తాను భావించడం లేదన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కరుణాకర్ నాయుడు, గంధం రాజు, రాఘవేంద్ర, ఎల్ రాజా, తూము సంతోష్, ఫణి కుమార్, అక్బర్, భాస్కర్, అప్పారావు, భరత్, రంగమోహన్, పృధ్వి, రజిత, రేష్మ ,సుజాత,రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయం అభివృద్ధికి కృషి

**ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు..**

**సాలహారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పోరాటయోధుడు,పేదల ఆరాధ్యదైవం కామ్రేడ్ కెవల్ కిషన్..

**ప్రజలు ఒక వ్యక్తిని అభిమానిస్తే, గుండెల్లో పెట్టుకుని కొలుస్తారు అనడానికి నిదర్శనమే కెవల్ కిషన్..**


**ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి...**

**నీలం మధు ముదిరాజ్..**

**ఘనంగా కెవల్ కిషన్ వర్ధంతి..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధుడు కామ్రేడ్ కేవల్ కిషన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు అన్నారు. శుక్రవారం కేవల్ కిషన్ వర్ధంతి సందర్భంగా చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు, మెదక్ జిల్లా చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో స్వర్గీయ కేవల్ కిషన్ ముదిరాజ్ స్మారకర్తము నిర్మించిన సమాధి వద్ద ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి రోజున నిర్వహించే జాతర ఎంతో ప్రసిద్ధి చెందింది అని నీలం మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు కేవల్ కిషన్ అన్నారు. మెదక్ ప్రాంతంలోని జమిందారుల ఆగడాలతో విసిగి వేసారిన పేదలను ఒక్కటి చేసి ప్రజాపోరాటాలు నిర్వహించారని తెలిపారు.దున్నేవాడికే భూమి అంటు భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిపెట్టారని కొనియాడారు.అలాగే కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి హక్కుల సాధనకు కృషి చేశాడన్నారు. అలాంటి మహనీయున్ని ప్రజలు స్మరించుకుంటు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి చుట్టూ ఎడ్లబండ్లను తిప్పుతూ జాతరను చేయడం ప్రశంసనీయమని తెలిపారు. ప్రజల కోసం జీవించి ప్రాణాలర్పించిన మహనీయులని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని కొలుస్తారనడానికి నిదర్శనమే కెవల్ కిషన్ పోరాటం అన్నారు. అలాంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మణిదీప్, దానంపల్లి సుజాతసత్యం, గీతనరేందర్, కృష్ణ, నాయకులు శ్రీనివాస్,మహేష్, గణేష్, ప్రవీణ్, రంజిత్, తధితరులు పాల్గొన్నారు.

## బాణాల అజయ్ కుమార్‌ను పరామర్శించిన డాక్టర్ అరుణ్ కుమార్ మరియు నీలా వెంకటేష్ అనంతయ్య



హైదరాబాద్: డిసెంబర్ 26బీ( వాయిస్ టూ డే): ప్రమాదవశాత్తు గాయపడిన బీసీ జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్‌ను ఆయన నివాసంలో నేషనల్ బీసీ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్ మరియు నీలా వెంకటేష్ అనంతయ్య పరామర్శించారు. ప్రమాదవశాత్తు గాయపడిన అజయ్ కుమార్ త్వరగా కోలుకోవాలని వారు కోరుకున్నారు. ఈ సందర్భంగా బాణాల అజయ్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేశాన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య, అరుణ్ బాబు ఆధ్వర్యంలో పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.



## బాలాజీ నగర్‌లో ఘనంగా వాజపేయి జయంతి ఉత్సవాలు

**కూకట్‌పల్లి అసెంబ్లీ నిజామాబాద్ జిల్లా బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు**

కూకట్ పల్లి, డిసెంబర్ 26(వాయిస్ టుడే): కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115వ డివిజన్ విజయదుర్గా టిఫిన్ సెంటర్ జంక్షన్ నందు భాజపా డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి101వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అసెంబ్లీ నిజామాబాద్ జిల్లా బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు మరియు అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్యరావు హాజరై వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా స్వెటర్లను పంపిణీ చేశారు,

ఈ సందర్భంగా ఇంచార్జి మాధవరం కాంతారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించిందని, ఆయన చేసిన అభివృద్ధి పనులు లక్షలాది మంది భారతీయుల జీవితాలను ప్రభావితం చేశాయని ఆయన్ని స్మరించుకుంటూ మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న 'సుపరిపాలన దినోత్సవంగా' జరుపుకుంటుందని గుర్తు చేస్తూ. దేశ ప్రజలందరికి ఈ సందర్భంగా కాంతారావు సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్యారావు, శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, భగవంత్ రెడ్డి, సంతోష్, సోమశేఖర్ రెడ్డి, వినోద్, తోట రమేష్, ఆకుల రాము, రవి కుమార్, కర్ర వేణు గోపాల్, కోటేశ్వరరావు, అర్జున్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ కార్డుల కోసం కోసం ప్రభుత్వం ఇచ్చిన జీవో 252ను నిరసిస్తూ

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

**కూకట్పల్లి నుంచి జర్నలిస్టులందరూ తరలి రావాలి**



కూకట్పల్లి, డిసెంబర్ 26(వాయిస్ టుడే): జర్నలిస్టులను విభజించి పాలించేలా తీసుకువచ్చిన జీవో 252 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (143) ఆధ్వర్యంలో 27న చేపట్టనున్న కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే 143) అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిర్ నాగరాజు యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు పిలుపునిచ్చారు. ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అగ్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా నాన్చుతూ ఇప్పుడు సవరణ పేరుతో అక్రిడేషన్ జర్నలిస్టులు ,మీడియా జర్నలిస్టులంటూ విభజిస్తూ జీవో జారీ చేయడం దారుణమని పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జీవో వల్ల చాలామంది జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులను పొందలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున టియుడబ్ల్యూజే 143 వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ మారుతి సాగర్ లు ఇచ్చిన పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి కూకట్పల్లి జర్నలిస్టులు అందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

## ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడి తప్పు చేశా సెల్ఫీ వీడియో తీసుకొని యువకుడి ఆత్మహత్య



జీడిమెట్ల: 'ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడి తప్పుచేశా.. ఇటీవల నా స్నేహితుడు ఆ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడు. అయినా నేను మారలేదు. అత్యాశకు పోయా. నా కారణంగా కుటుంబం, స్నేహితులు ఎవరూ సంతోషంగాలేరు. నాకు బతుకుమీద ఆశలేదు' అంటూ ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన సూరారం ఠాణా పరిధిలో శుక్రవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. రాజీవ్ గృహకల్పలో నివసించే రవీందర్(23) ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఉద్యోగం చేసి ప్రస్తుతం ఇంటివద్దే ఉన్నారు. కొంతకాలంగా ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు బానిసయ్యాడు. ఈ క్రమంలో అప్పులు చేసి పోగొట్టుకున్నాడు. ఎవరూ బెట్టింగ్ జోలికివెళ్లొద్దని చెబుతూ..తాను బతకలేనని సారీ అంటూ పేర్కొన్నాడు. పోలీసులు కేసునమోదు చేసినట్లు సమాచారం.

## రండి.. చర్చించండి

**థింక్‌స్మార్ట్, స్పీక్ లౌడ్ థీమ్‌తో 'ఒపీనియన్ వేదిక' చర్చలు సాగుతాయిలా**



హైదరాబాద్,, ఫిల్మ్‌నగర్: సామాజిక మాధ్యమాల్లో పెట్టే చిన్న వ్యాఖ్య (కామెంట్)తో పెద్ద యుద్ధాలే జరుగుతాయి. విషయ పరిజ్ఞానం లేకుండా జరిగే వాగ్వాదాలతో పరస్పర విద్వేషాలు పెరుగుతున్న సందర్భాలు అనేకం. ఈ నేపథ్యంలో నగరంలోని హైవైబ్ స్టూడియో 'థింక్‌స్మార్ట్, స్పీక్ లౌడ్' థీమ్‌తో 'ఒపీనియన్ వేదిక' చర్చా కార్యక్రమం నిర్వహిస్తోంది. కళాశాలల విద్యార్థులు, విషయ నిపుణులు, ఐటీ ఉద్యోగులు, న్యాయవాదులు పాల్గొనే ఈ చర్చల్లో వర్తమాన వ్యవహారాలు, సామాజిక సమస్యలు, జీవనశైలి పోకడల అంశాలపై చర్చిస్తున్నారు. మాట్లాడామా.. వదిలేశామా అన్నట్లు కాకుండా ఆయా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నట్లు నిర్వాహకురాలు ప్రసన్న తెలిపారు. విద్య, వైద్యం, పౌర సమస్యలపై జరిగే చర్చల్లో వచ్చిన పరిష్కారాలను అమలు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవిస్తామని వెల్లడించారు.

సొంత అభిప్రాయాలు విశ్లేషించి, ఇతరుల వాదనలు పరిశీలించి, తప్పొప్పులు, బలహీనతలు గుర్తించడం సాధ్యమవుతుంది. స్పష్టంగా మాట్లాడటం, వినడం, ప్రశ్నలు వేయడం నేర్చుకోవచ్చు. అంతేకాదు ఇతరులతో సమర్థవంతంగా సంభాషించే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. అంతేకాదు ఒత్తిడిలో ఎలా నిర్ణయాలు తీసుకోవాలో తెలుసుకోవచ్చు.

# కూకట్‌పల్లిలో రంగా వర్ధంతి ఘన నివాళులు

**సామాన్యుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన అమరుడు – వంగవీటి మోహన్ రంగా**



కూకట్‌పల్లి, డిసెంబర్ 26 (వాయిస్ టుడే) : కూకట్‌పల్లిలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటేపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నివాళుల కార్యక్రమం ప్రజలతో కిటకిటలాడింది. రంగా ఆశయాలు, త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం నాయకులు దాదె వెంకట్ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్ హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వీరితో పాటు పగడాల వెంకటేష్, శ్యామ్, పలువురు రాజకీయ నాయకులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దాదె వెంకట్ పటేల్ మాట్లాడుతూ, వంగవీటి మోహన్ రంగా కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, సామాన్య ప్రజల హక్కుల కోసం ప్రాణాలర్పించిన ఉద్యమశక్తిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. పేదలు, బడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిదని, రాజకీయాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అరుదైన నాయకుడు రంగా అని పేర్కొన్నారు.

నేటి యువత రంగా త్యాగాన్ని, ఆయన చూపిన ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం కోసం ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. రంగా ఆశయాలు కాపులకే కాకుండా అన్ని బడుగు వర్గాలకు మార్గదర్శకమని స్పష్టం చేశారు.

**మోటేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ**

కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ, వంగవీటి మోహన్ రంగా త్యాగం, సేవాభావం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అపార నిబద్ధతను నేటి యువత తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల కోసం నిలబడి పోరాడిన నాయకుడే నిజమైన నాయకుడు అనే విషయాన్ని రంగా తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు. రంగా ఆశయాలు, సిద్ధాంతాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని, ముఖ్యంగా యువతలో సామాజిక బాధ్యత, ధైర్యం, న్యాయపోరాట స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రంగా చూపిన మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.



అలాగే రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని, సమాజంలో ఐక్యత, న్యాయం, సమానత్వం కోసం ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.

**ప్రజల మనసుల్లో చిరస్థాయి నాయకుడు**

వక్తలు మాట్లాడుతూ, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా సామాన్య ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ధీర నాయకుడని కొనియాడారు. పేదలు, బడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేసిన సేవలు నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవి వంగవీటి మోహన్ రంగా కు ఘనంగా నివాళులు అర్పించారు.

## పాతబస్తీలో రౌడీల హల్‌చల్

**బస్తీల్లో బెదిరింపులు, వసూళ్ల దందా**



హైదరాబాద్, కేశవగిరి, న్యూస్‌టుడే: పాతబస్తీలో నిత్యం హత్యలు, హత్యాయత్నాలతో రౌడీషీటర్లు అలజడి రేపుతున్నారు. భూ కబ్జాలు, అక్రమ వసూళ్లతో సామాన్యులను ఆందోళనకు గురిచేస్తున్నారు. హద్దుమీరిన రౌడీ జులుం ప్రభుత్వానికి తలనొప్పిగా మారటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. పోలీసుల కౌన్సెలింగ్‌ను ఖాతరు చేయకుండా దందాలకు పాల్పడుతున్న 74 మంది రౌడీషీటర్లను గుర్తించారు. నగర సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీయిజానికి ముకుతాడు వేసేందుకు సన్నద్ధమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల పలు నేరాలతో ప్రమేయం ఉన్నట్టు గుర్తించిన రౌడీషీటర్ల నివాసాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. ఆయా ఠాణాల పరిధిలో రౌడీషీటర్ల కదలికలను గమనిస్తున్నారు. నగర పోలీసు కమిషనరేట్ ఏడు జోన్లలో సుమారు 1600 మంది రౌడీషీటర్లున్నారు. వీరిలో సౌత్‌వెస్ట్, సౌత్‌ఈస్ట్, సౌత్‌జోన్ పరిధిలోనే 900 మంది ఉన్నారు. 380 మంది దక్షిణ మండల పరిధిలో ఉంటే.. 74 మంది భూ ఆక్రమణలు, ప్రైవేటు సెటిల్‌మెంట్స్, జూద స్థావరాలు, బెదిరింపులతో హల్‌చల్ చేస్తున్నట్టు అంచనాకు వచ్చారు. ముందుగా వీరి ఆటకట్టించటం ద్వారా సమస్యను అధిగమించవచ్చనే నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. శాంతిభద్రతలు, ఎస్బీ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు వీరి కదలికలను గమనిస్తున్నారు. జైలు నుంచి విడుదలయ్యాక ఎవరితో కలుస్తున్నారనేది తెలుసుకుంటారు. రౌడీషీటర్లకు కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తూ ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

**ఆధిపత్యానికి గ్యాంగ్‌వార్**

కొందరు రౌడీషీటర్లు గల్లీ స్థాయి నుంచి రాజకీయ, ఆర్థిక పలుకుబడితో రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణిస్తున్నారు. పైస్థాయి పైరవీలతో తుపాకీ లైసెన్స్‌లు తీసుకున్నారు. స్థానికంగా నిరుద్యోగ యువత, మైనర్లకు డబ్బు, విలాసాల ఆశచూపి అనుచరులుగా మార్చు కుంటున్నారు. ఆధిపత్యం సాధించేందుకు అక్రమ తుపాకులు వినియోగిస్తున్నారు. పోలీసుల కన్ను గప్పేందుకు వేరే ప్రాంతాలకు మకాం మార్చుతున్నారు. ఇటీవల సౌత్‌వెస్ట్ డీసీపీపై కత్తితో దాడికి తెగబడిన చైన్‌స్నాచర్ చిక్కకూడదనే ఉద్దేశంతో మరోచోటికి వెళ్లినట్టు దర్యాప్తులో గుర్తించారు. ఛత్రినాకకు చెందిన రౌడీషీటర్ సయ్యద్ సల్మాన్ బైండోవర్ నిబంధన ఉల్లంఘించి నేరాలకు పాల్పడటంతో జైలుకు తరలించారు. సౌత్‌వెస్ట్, సౌత్‌ఈస్ట్, సౌత్‌జోన్ల పరిధిలో అక్రమ కార్యకలాపాలు, ప్రతీకార గొడవలతో చెలరేగిన 10 ముఠాల్లోని 86 మంది రౌడీషీటర్లను అదనపు మెజిస్ట్రేట్ హోదాలో సీపీ సజ్జనార్ బైండోవర్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బాండ్ రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కోకాపేటలో మున్నూరుకాపు ఆత్మగౌరవ భవనం పనుల సమీక్ష

**ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి గంగుల నేతృత్వంలో కీలక సమావేశం**



హైదరాబాద్ (వాయిస్ టుడే): హైదరాబాద్ కోకాపేటలో నిర్మాణంలో ఉన్న మున్నూరుకాపు ఆత్మగౌరవ భవనం పనులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మున్నూరుకాపు ప్రముఖులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. మున్నూరుకాపు సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవనున్న ఈ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే కోకాపేటలో 5 ఎకరాల భూమిని కేటాయించిన విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీరమల్ల ప్రకాష్, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ మీసాల చంద్రయ్య, కౌన్సిల్ సభ్యులు సుంకర బాలకిషన్, సీ.విఠల్, రౌతు కనకయ్య తదితరులు పాల్గొన్నారు. భవన నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడం, భవిష్యత్‌లో భవనం ద్వారా సమాజానికి అందించాల్సిన విద్యా, ఉపాధి, సామాజిక కార్యక్రమాల రూపకల్పనపై సుమారు మూడు గంటల పాటు విస్తృతంగా చర్చించారు. ఈ ఆత్మగౌరవ భవనం మున్నూరుకాపు యువతకు దిశానిర్దేశం చేసే కేంద్రంగా, సమాజ ఐక్యతకు వేదికగా నిలవాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా వచ్చే నెల జనవరి 11వ తేదీన రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపు పెద్దలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సమాజ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖులు గాలి అనిల్ కుమార్, మంగళారపు లక్ష్మణ్, కాశెట్టి కుమార్, లవంగాల అనిల్ కుమార్, ఆవుల రామారావు, ఇసంపల్లి వెంకన్న, కే.ఎస్. ఆనందరావు, ఎర్రా నాగేంద్రబాబు, అల్వూరి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.



# విశ్వకర్మలు రాజకీయంగా ఎదగాలి

## సర్పంచులుగా వార్డ్ మెంబర్లుగా గెలిచిన ప్రజా ప్రతినిధులను సన్మానించిన విశ్వకర్మ సంఘం...

## వచ్చే ఎన్నికలలో సత్తా చాటుదాం విశ్వకర్మల ఐక్యతను చాటి చెబుదాం ...



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ని విశ్వకర్మ సంఘం భవనంలో ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా మొన్న జరిగిన సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎలక్షన్లలో గెలిచిన విశ్వకర్మ ప్రజాప్రతినిధులను విశ్వకర్మ సంఘం తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలంతా ఐక్యమై జాతి యొక్క శ్రేయస్సు కోసం పోరాటం చేయాలని సర్పంచ్లుగా వార్డ్ మెంబర్లను కాకుండా ఎంపీటీసీలుగా ఎమ్మెల్యేలుగా కూడా ఎదగాలని మన జాతి ముద్దుబిడ్డ లైన శ్రీకాంత్ చారి వారి త్యాగాలను వారి ఆశయాలను కొనసాగించుకుంటూ రాజకీయాల్లో నూతన ఒరవడి తీసుకురావాలని ఆకాంక్షించారు అంతేకాకుండా మన విశ్వకర్మ నుంచి చట్టసభల్లో మధుసూదనా చారి ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలంగాణ మొట్టమొదటి శాసన సభ స్పీకర్గా మరియు శాసనమండలి సభ్యునిగా వ్యవహరిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని విశ్వకర్మలంతా రాజకీయ అస్థిరతను సాధించాలని మనందరం ఏకమై రాజకీయ పోరాటం చేయాలని రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విశ్వకర్మలంతా పోటీ చేసి విజయ కేతనం ఎగిరేయాలని మన యొక్క జాతి యొక్క ఐక్యతను చాటి చెప్పి రాజకీయంగా విశ్వకర్మలు కూడా ఎదగ గలరు అని నిరూపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ తమకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా యొక్క జాతి యొక్క నమ్మకాన్ని విశ్వసంగా చూపెడతామని మా సంఘం మమ్మల్ని గుర్తించి మాకు సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఇలాంటి ప్రోత్సాహం ఉంటే ఇంకా ముందు ముందు రాజకీయాల్లో అనేక విజయాలు సాధిస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎగ్గోజు సుదర్శన చారి హుస్నాబాద్ మండల అధ్యక్షులు ఎగ్గోజు శ్రీనివాస చారి అక్కన్నపేట మండల అధ్యక్షులు కర్ణ కంటి శ్రీశైలం చారి చిగురుమామిడి మండల అధ్యక్షులు శ్రీ రామోజీ రాజకుమార్ కోహెడ మండల అధ్యక్షులు రవీంద్ర చారి హుస్నాబాద్ టౌన్ ప్రెసిడెంట్ చారి నందారం గ్రామ సర్పంచ్ సుగుర్తి శ్రీలత బాలరాజ్ వార్డు సభ్యులు విశ్వకర్మ పరిషత్ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లెల గడ్డ హాస్టలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడంలింగమూర్తి

### మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతాం

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో ని జిల్లెలగడ్డ గ్రామ పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలుర వసతి గృహం నందు నీటి అసౌకర్యం వల్ల విద్యార్థులు వసతి గృహ పక్కన ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి ఆరుబయట స్నానాలు చేస్తున్న విషయం తెలుసుకొని ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి వసతి గృహాన్ని సందర్శించి ప్రిన్సిపాల్ రాజుని కలిసి సమస్యను అడిగి తెలుసుకున్నారు. 20వేల నీటి సామర్థ్యం గల ట్యాంకు ఉన్నదని, మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదని, బోరు ఉన్నా కూడా దానికి హ్యాండిల్ లేదని కళాశాల ప్రిన్సిపాల్ రాజు వివరించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, మంత్రి పిఏ దృష్టికి తీసుకెళ్లినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. అదనంగా 20 వేల నీటి సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకును, బోరుకు హ్యాండిల్ ను, మూడు అదనపు తరగతి గదులను త్వరితగతిన పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారని తెలిపారు. మిర్జాపూర్, బల్లు నాయక్ తండ, జిల్లుల గడ్డ గ్రామ సర్పంచులు ఈ వసతిగృహ సౌకర్యాల కొరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నీటి సౌకర్యార్థం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహ విద్యార్థులకు మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా త్వరగా పనులు చేపట్టి నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వారి వెంట జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ మరియు జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## మదాసి కురువలు రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలి...

### నడిగడ్డ హక్కుల పోరాట కమిటీ అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్

మక్తల్ డిసెంబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధి: మదాసి కురువ సంఘ సభ్యులు రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన మదాసి కురువ నూతన సర్పంచులు ,ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అందరికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ తో పాటు ముఖ్య నేతలు మాట్లాడుతూ... మదాసి కురువలు ఆర్థికంగా విద్యాపరంగా ఎందులోనూ తీసిపోరని, రాబోయే రోజుల్లో అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ ,జడ్పిటిసి, సింగిల్ విండో, మున్సిపల్ వార్డు మెంబర్లు గా గెలిచి రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో మక్తల్ మార్కెట్ డైరెక్టర్, నారాయణపేట జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు తంగిడి నాగరాజు, మాజీ జెడ్పిటిసి, జిల్లా మదాసి కురువ సంఘం అధ్యక్షులు వేంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు సార్, మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు ఓబులాపూర్ అంజప్ప, నారాయణపేట నియోజకవర్గ అధ్యక్షులు హనుమంతు, మక్తల్ మండల అధ్యక్షులు కురువ లింగం, మాగనూరు మండల అధ్యక్షులు యుగంధర్, కృష్ణ మండల అధ్యక్షులు మహాలింగ, ఉట్కూరు మండల అధ్యక్షులు పొర్ల లింగప్ప, కుల పెద్దలు బూత్పూర్ హనుమంతు, ముసలాయపల్లి రాజు, గజలప్ప, హిందూపూర్ శంకర్, సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరిన నూతన సర్పంచ్



సిరిసిల్ల వాయిస్ టుడే న్యూస్ డిసెంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామ సర్పంచ్ గంధం శ్రీనివాస్, వార్డు సభ్యులు, పత్యం శేఖర్,గంధం రాజు,గంధం యాదగిరి,సత్యపాల్, శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గ్రామ శాఖ అధ్యక్షులు దాకూరి మాధవ్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో నేడు నామాపూర్ లోని కెకె మహేందర్ రెడ్డి నివాసం లో పార్టీ లో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మహేందర్ రెడ్డి, రేవంత్ రెడ్డి ప్రజా పాలన పై నమ్మకం తో తమ గ్రామం అభివృద్ధి కోరి పార్టీ లో చేరిన వారికి అండగా ఉంటాము అని బరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, గుగ్గిళ్ళ శ్రీకాంత్, బైరీనేని రాము, సత్తు శ్రీనివాస్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న భక్తులను మోసం చేస్తే జైలుకే

### ఏఎస్పీ రుత్విక్ సాయి

### భీమన్న ఆలయంలో దర్శనాల దందా పై పోలీసుల ఉక్కుపాదం

### ఏడుగురిపై కేసు నమోదుబీ

### దళారులను నమ్మొద్దు.. కౌంటర్లో నే టికెట్లు కొనండిబీ ఏఎస్పీ స్పష్టీకరణ..



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో భక్తుల అమాయ కత్వాన్ని ఆసరా గా చేసుకుని వసూళ్ల కు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి హెచ్చరించారు .శు క్రవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. దర్శనాల పేరు తో భక్తుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఏడుగురి ని గుర్తించి, వారి పై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రానున్న మేడారం జాతర ను పురస్కరించుకుని వేములవాడ కు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఇదే అదనుగా భావించిన కొందరు దళారులు 'విఐపి దర్శనం' కల్పిస్తామంటూ భక్తుల ను తప్పుదోవ పట్టించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టి కి వచ్చిందని ఏఎస్పీ తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. భక్తులు ప్రైవేట్ వ్యక్తులను లేదా దళారులను నమ్మి మోసపోవద్దు. దర్శన టికెట్లను కేవలం ఆలయ కౌంటర్లలో మాత్రమే కొనుగోలు చేయాలి" అని ఆయన సూచించారు. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లు కలగకుండా సిసి కెమెరాలు, పోలీసులు, మరియు షీ టీమ్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఏఎస్పీ వివరించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా దర్శనాల పేరు తో డబ్బులు అడిగితే వెంటనే 100 డయల్ తో పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.



## ఏడాకులపల్లిలో పలువురు యువ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 26 : ఝరాసంగం మండల కేంద్రమైన గ్రామంలో ఏడాకులపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువత భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ "గ్రామాల అభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు అవకాశాలే బీఆర్ఎస్ లక్ష్యం. ప్రజల నమ్మకమే మా బలం. ఏడాకులపల్లి ప్రజల విశ్వాసంతో పార్టీ మరింత బలోపేతం అవుతుంది" అని తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బేగరి శాంసుందర్, బేగరి సుధాకర్, దండు జీవరత్నం, బేగరి రాజు, బేగరి యేసు, బోయిని శేఖర్, ఎక్కలి రామ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ ప్రభు పాటిల్ నాయకులు వెంకటేష్ యాదవ్, బద్రి వెంకట్, బస్వరాజ్ పాటిల్, శంకర్ యాదవ్, నవీన్ పాటిల్, రవి కుమార్, బస్వరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వీర్ బాల్ దివస్ సందర్భంగాబీ బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడు తూ.. వీర్ బాల్ దివస్‌ను ప్రతి సంవత్స రం డిసెంబర్ 26 న జరుపుకుం టామని, 1664 డిసెంబర్ 26 న కేవలం పదేళ్ల వయస్సులోనే ధర్మ పరిరక్షణ కోసం ప్రాణాలను అర్పించిన గురు గోబింద్ సింగ్ కుమారులు బాబా జోరావర్ సింగ్ (9 సంవత్సరాలు), బాబా ఫతే సింగ్ (7 సంవత్సరాలు) వీరత్వం, ధైర్యం, ధర్మనిష్ఠకు ప్రతీకలుగా భారత చరిత్రలో చిర స్థాయి గా నిలిచా రని అన్నారు. మొఘల్ పాలకుడు వజీర్ ఖాన్ ఇస్లాం మతం లోకి మారాల ని ఒత్తిడి చేయగా,ధర్మాన్ని వదిలి పెట్టడం కన్నా మరణమే మాకు శ్రేయస్కరం అని స్పష్టంగా ప్రకటించి, చివరికి గోడలో సజీవంగా చేర్చబడి అమరులైన ఈ బాల వీరుల త్యాగం భారతదేశ చరిత్రలోనే కాదు, ప్రపంచ చరిత్రలో కూడా అపూర్వమని పేర్కొన్నారు. పిల్లల్లో ధైర్యం, దేశభక్తి, ధర్మంపై అచంచలమైన విశ్వాసాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం ఈ దినాన్ని 'వీర్ బాల్ దివస్'గా ప్రకటిం చిందని తెలిపారు. ఈ వీర బాలుల త్యాగం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మోర శ్రీహరి, ప్రధాన కార్యదర్శిలు, మెరుగు శ్రీనివాస్, కొండా నరేష్,అధికార ప్రతినిధి దూడం సురేష్, దేవరాజు, సూరం వినయ్, వెంకటేష్, వంతుడుల సుధాకర్, బాలకిషన్, గాలి శ్రీనివాస్, వడ్నాల శేఖర్, కొంపెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. సమ్మక్క%-%సారలమ్మ జాతర ప్రారంభం కావడం, వరుస సెలవులు ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు.జాతర కు వెళ్లే ముందు ఆనవాయితీ గా వేముల వాడ క్షేత్రంలోని స్వామి వారిని దర్శించు కోవడం భక్తులలో సంప్రదాయం గా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారి కోడె మొక్కులు చెల్లించి, అభిషేకాలు, అన్నపూజలు, చండీ హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.

## ఎల్.ఓ.సిని అందజేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



ఝరాసంగం సంగారెడ్డిజిల్లా డిసెంబర్ 26 : ఝరాసంగం మండల కేంద్రమైన ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝరసంఘంమండలం జీర్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మరి భాగ్య. భర్త మహేందర్ గారికి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,20,000/-( రెండు లక్షల.ఇరవైల రూపాయల)ఎల్.ఓ.సి మంజూరు చేయించి లబ్ధిదారురాలుకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావ్ ఈ సందర్భంగా లబ్ధిదారురాలు %ు% వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.



## రివర్ ఫెస్టివల్‌లో భాగంగా తెప్పోత్సవ ఘాట్ వద్ద ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్, నది హారతి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 26: "వేరు ది రివర్ ఫెస్టివల్" లో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటల నుండి భద్రాచలం తెప్పోత్సవ ఘాట్ వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జితేష్ వి. పాటిల్, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 230 మంది లోకల్ యువత పాల్గొనే ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్ (ఫ్లాస్ మోబ్ పర్ఫామెన్స్ ) (ఒకేసారి నృత్యం) ప్రధాన ఆకర్షణగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యువత సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, నదుల పట్ల అవగాహనను పెంపొందించే విధంగా ఈ ప్రదర్శనలు రూపొందించబడ్డాయని తెలిపారు. ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్ అనంతరం నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నదుల సంరక్షణ, ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**-వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.**

**రంగశాయిపేటలో ఎన్ ఆర్ సి బి నీ ప్రారంభించిన ప్రదీప్ రావు కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్**



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 26 : మహిళలు స్వయం ఉపాదితో ఆర్థికంగా ఎదగాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. నగరంలోని రంగశాయిపేట జంక్షన్లో నాగినేని స్రవంతిసంపత్ రావు నూతనంగా ఏర్పాటు చేసిన మోడల్ రైతు చికెన్ బజార్ (ఎస్ఆర్సీబీ) ను 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణందర్ తో కలిసి ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. మహిళలు ఉద్యోగాలు చేయటమే కాదు ఉద్యోగాలను సృష్టించేలా ఎదగాలని అన్నారు. మారిన జీవన పరిణామాలతో పాటు ప్రాంతీయ అవసరాలను గుర్తించి వ్యాపారాలను విస్తరించుకోవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ భారత్ ను ప్రపంచంలోనే అతి పెద్ద గ్లోబల్ మార్కెట్ గా మార్చుతున్నారన్నారు. హెూటల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రపంచంలోనే డిమాండ్ కలిగిన వ్యాపారం అన్నారు. వ్యాపారస్థులు, ఎంట్రప్రెన్యూర్లు నూతన ఆలోచనలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పతకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. నూతన వ్యా పారంలో అభివృద్ధి చెందాలని స్రవంతి సంపత్ రావు లను ఆశీర్వదించారు. మహిళలు అన్నీ రంగాల్లో రాణించడమే మహిళా సాధికారితకు అర్థం అని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కర్నె రవీందర్, సిద్ధం నరేష్, మల్లాది తిరుపతిరెడ్డి, కందిమల్ల మహేష్, బక్కి రంజిత్, కొండ్రెడ్డి నవీన్రెడ్డి, మండల నరసింహారాములు, మండల అధ్యక్షులు తాళ్ళపల్లి అర్జున్, బోరిగం నాగరాజు, ఆరె కార్తిక్, కర్నె వాసుదేవ్, శ్రీరామోజు మోహనాచారి, నాయిని అశోక్, పెరుమాండ్ల రమేష్, కొట్టే వినయ్, ఆకుల వెంకన్న, మండల పరుశరాములు, దూడ పరమేశ్వర్, నాగినేని అత్విక, కృషిక్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బీవీఎన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మక్తల్ డిసెంబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధి : మఖ్తల్ పట్టణంలోని భారతి విద్యానికేతన్ పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. ప్రారంభ ఏడాది నుంచి పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని అందరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాల చరిత్రలో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవాలని ఆనందంగా ఉందని పాఠశాల ఛైర్మన్ బి. నాగిరెడ్డి తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల యాజమాన్యం, సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిబిఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ బి. కాంత రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బి. శ్రవణ్ కుమార్ రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్టీ అరవింద్ కుమార్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ వి. శ్వేతా రెడ్డి, సిబ్బంది శైలజ , నరేందర్ సాయిరాం రెడ్డి, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ భూమేష్, తిరుమల్ రావులకు గణేష్ నగర్ ఆధ్వర్యంలో సన్మానం

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 26 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని గణేష్ నగర్ లో నివసిస్తున్న నూతనంగా ఎన్నికైన ఐతరాజు పల్లి గ్రామ సర్పంచ్ ది కొండ భూమేష్, నరసయ్య పల్లి సర్పంచ్ గ్రామ జూపల్లి తిరుమల్ రావు, విజయం సాధించడంతో, వారి ఇరువురికి గణేష్ నగర్ కాలనీవాసులు, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండాలని ప్రజల మన్ననలు పొందాలని వారికి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచుల కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ పురం హరికిషన్ రావు, గౌరవ అధ్యక్షులు గుర్రాల శంకరయ్య, సెక్రెటరీ పూసాల కృష్ణచారి, క్యాషియర్ బొల్లం అశోక్, పడాల శ్రీరాములు, తాటిపెల్లి రాజు, ప్రకాష్ రావు పెద్దన్న కట్ల సంపత్, కోడూరి వెంకటేశం, కోడూరి సతీష్, నల్ల శ్రీనివాస్, రాయిల్ల నవీన్, జానీ బాబు, బాబురావు, మెరుగు సంపత్, ఆడెపు పాండు, జొన్నల రవీందర్, చొక్కయ్య, అడిచర్ల రమేష్, కొల్లూరి అశోక్, జూలూరి అశోక్, వేణు, మెరుగు రవీందర్, నోముల శ్రీనివాసరెడ్డి, సత్యం రమేష్, గణేష్ నగర్ ఉత్సవ కమిటీ కాలనీవాసులు పాల్గొన్నారు..



## సజ్జాపూర్‌లో దళితుడి ఇంటి కూల్చివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 26: కోహిర్ మండలంలో సజ్జాపూర్ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో, దళిత కుటుంబానికి చెందిన బేగరి రాములు ఇంటిని కాంగ్రెస్ నాయకులు బుల్డోజర్‌తో కూల్చివేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

శనివారం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "కూల్చడం తప్ప కట్టడం తెలియని కాంగ్రెస్ ప్రభుత్వం%ా% ఓటమిని జీర్ణించుకోలేక ఓటర్లపై దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తాం." అని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే. బాధిత కుటుంబానికి నూతన గృహం నిర్మించేందుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు తక్షణ సహాయంగా ?1,00,000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, నాయకులు నామ రవికిరణ్, లక్ష్మపురం భూమన్న, హెూతి సర్పంచ్ మచ్చేందర్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్, రాజ్ శేఖర్,

సంపత్, నర్సింలు, గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్ల నర్సింలు, మొగలయ్య, శివకాంత్ రెడ్డి, డేవిడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు యువకులను డి కొన్న కారు




చేవెళ్ల...డిసెంబర్ 26 (వాయిస్ టుడే)ద్విచక్ర వాహనం పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులను కారు ఢీకొట్టిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల వైపు నుంచి సంగారెడ్డి వైపుకు వెళుతున్న ద్విచక్ర వాహనమును శ్రీ చైతన్య స్కూల్ దగ్గర వెనుక వైపు నుంచి వచ్చి అజాగ్రత్తగా కారును నడుపుతూ డ్రైవర్ సతీష్, ఇంద్రకరణ్ అనే వ్యక్తి టక్కర్ ఇచ్చాడు. ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు, ముసాపేట్ గ్రామానికి చెందిన చెరుకుపల్లి విష్ణు,( 21)అదే గ్రామానికి చెందిన నవీన్ ,(34) వ్యక్తులకు తీవ్ర గాయాలై వారు ఇరువురిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**క్రీస్తు సందేశంతో ఐక్యత పిలుపు... ముదిగొండలో క్రిస్మస్ విందు**



ముదిగొండ మండలం డిసెంబర్ 26 వాయిస్ టుడే : క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా ముదిగొండ మండలంలోని క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ విందు కార్యక్రమం నిర్వహించారు. ముదిగొండ ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ నందిగామ ఆంటోనీ వారి ఆహ్వానం మేరకు వెంకటాపురం నూతన సర్పంచ్ కందుల బాలచందర్, ముదిగొండ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి శాలువాలతో ఘనంగా సత్కరించి క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు జన్మ సందేశం ప్రేమ, క్షమ, శాంతి, సేవలను బోధిస్తుందని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందరూ ఐక్యతతో, సౌహార్దంతో కలిసి జీవించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల ఫాస్టర్ ఫెలోషిప్‌కు చెందిన పలువురు ఫాస్టర్లు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వెంకటాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గంట వెంకట్రావు, సేవాదళ్ అధ్యక్షుడు చిర్రా శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తోటమల్ల ఉదయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.




## యూరియా అందించలేని దుస్థితిలో పాలకులు

తొర్రూరు, డిసెంబర్ 26 వాయిస్ టుడే : దేశానికి అన్నం పెడుతున్న రైతుకు అవసరమైన యూరియాను అందించలేని దుస్థితిలో నేటి పాలకులు ఉన్నారని సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తొర్రూరులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జెండాను డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు దిగుబడిలో కీలకమైన యూరియాను గత, నేటి సీజన్లో రైతులకు అందించటంలో ఘోరంగా విఫలమైనారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత రాహిత్యంగా వ్యవహరించటం వల్లనే రైతులు రోడ్డు లోకి నిరసన తెలియజేసే దుస్థితి ఏర్పడదని అన్నారు. పైగా రైతు సమస్యలపై అందరూ మోసలి కన్నీరు కారుస్తారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా రైతు పండించిన పంటలను మార్కెట్లో అమ్ముకోకుండా వ్యవసాయ మార్కెట్ల రద్దు చేయటానికి ప్రైవేట్ పరం చేయటం,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు కుట్రలు, కోట్లాదిమంది కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ ఇలా ఎన్నో ప్రజా వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకొస్తుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు లో పూర్తిగా విఫలమైందని అన్నారు. రేవంత్ సర్కార్ మాటలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.దీనిపై రైతులు కార్మికులు సకల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, అర్వపల్లి ఎంకన్న, మురళి ,శ్రీను పుల్లయ్య, వెంకన్న ,చంద్రయ్య, రమేష్ ,రాములు ,వెంకటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువత చరవాణిని దూరం పెట్టి పుస్తకంతో చెలిమి చేయండి..

**తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర.**




వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 26: హైద్రాబాద్ మహానగరంలో ఎన్టీఆర్ స్టేడియంలో కొలువుదీరిన 38వ జాతీయ పుస్తక ప్రదర్శనను నిర్వహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర పుస్తక ప్రదర్శన ను సందర్శించారు. అనంతరం అయన మాట్లాడుతూ యువత చరవాణిని దూరం పెట్టి పుస్తకంతో చెలిమి చేయడం ద్వారా విజ్ఞానాన్ని పొందడముతో పాటు మెదడు చురుకుగా ఉంటూ పుస్తకాల నుంచి కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మనలో ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నార అంతే గాక పుస్తకాలు మన ఆలోచనలను కొత్త దిశ చూపిస్తూ సృజనాత్మకతను పెంచుతాయంటూ యువతకు తల్లితండ్రులు ఉపాధ్యాయులు పుస్తక పఠనం పై ఆసక్తి పొంపొందిచుటకు కృషి చేయాలని అయన అన్నారు.

## మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు



తొర్రూరు, డిసెంబర్ 26 వాయిస్ టుడే : మేడారం జాతరకు తొర్రూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈనెల 28 నుంచి వారం రోజులపాటు 100 బస్సులు మేడారం జాతరకు నడుపుతున్నట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటలకు తొర్రూరు బస్టాండు నుంచి బయలుదేరుతాయని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేశామని, భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అద్దె వాహనాలు గద్దెలకు దూరంలో నిలుపుతారని, కానీ ఆర్టీసీ బస్సులు మాత్రం సమ్మక్క సారక్క గద్దెల వరకు వెళ్తాయని తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళలకు వర్తిస్తుందని, మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొర్రూరులో బయలుదేరిన బస్సులు వర్ధన్న పేట, వరంగల్, ములుగు, పస్రా మీదుగా మేడారం చేరుకుంటాయని తెలిపారు. భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థ అభ్యున్నతికి సహకరించాలన్నారు.

## ఘనంగా మట్టా దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు

**హాజరైన ఐజేయూ, టీయూడబ్ల్యూజే నాయకులు**

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 26 : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ 47వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ హంటర్ రోడ్ శ్రీసాయి నగర్ కాలనీలోని పీఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు టీయూడబ్ల్యూజే, ఐజేయూ వరంగల్, హనుమకొండ జిల్లాల నాయకులు, జర్నలిస్టులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు దుర్గాప్రసాద్ కు పూలబొకేలు అందించి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, సంగోజు రవి, తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘం అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్, రెండు జిల్లాల నాయకులు నల్లాలు బుచ్చిరెడ్డి, కోదాటి గోపి, మహేష్, పి. విష్ణువర్ధన్, నయీం, జన్ను స్వామి, బుదారపు శ్రీనివాస్, భాస్కర్, రాజేంద్ర ప్రసాద్, సతీష్, జనార్ధన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా రంగనాడు విశాఖ సభ గర్జన

## రంగా త్యాగం నుంచి కాపుల రాజ్యాధికార దిశగా పయనం

విశాఖపట్నం, ( వాయిస్ టుడే ప్రతినిధి ): విశాఖపట్నం నగర నడిబొడ్డున ఆదివారం జరిగిన అమరజీవి వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సభ "రంగనాడు" చరిత్రాత్మకంగా నిలిచింది. కాపుల ఆత్మగౌరవానికి ప్రతీకగా, బడుగు-బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన రంగా త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ భారీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. ఈ ఘన సభ కాపుల ఐక్యతను ప్రతిబింబిస్తూ, రంగా త్యాగం స్ఫూర్తితో రాజ్యాధికార సాధన దిశగా ముందడుగు వేయడంలో చరిత్రాత్మకంగా నిలిచింది.

### రంగనాడు: కాపుల ఐక్యతకు ప్రతీక

సభలో రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా రాజకీయ చైతన్యం రగిలించడం జరిగింది. కాపులు%-%బీసీల ఐక్యత ద్వారా రాజ్యాధికార సాధన ప్రధాన లక్ష్యంగా సభను ఏర్పాటుచేశారు. సభలో భాగంగా కాపుల సంఘాలు, బీసీ సమాఖ్యలు, స్థానిక నాయకులు మరియు యువత ప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు.

### ముఖ్య అతిథుల హాజరు

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, బీసీ జేఏసీ చైర్మన్,వంగవీటి ఆశాకిరణ్ రంగా,డా. కొండ దేవయ్య పటేల్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం & బీసీ JAC స్టేట్ కన్వీనర్,రజనీకాంత్ సంగని పటేల్, GMA కన్వీనర్ (అమెరికా), కొత్త లక్ష్మణ్ పటేల్, బీసీ జర్నలిస్ట్ జేఏసీ కన్వినర్ పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ మరియు పలువురు ప్రముఖులు, నాయకులు, సంఘాల ప్రతినిధులు సభను అద్వితీయంగా తీర్చిదిద్దారు.

### "రంగా ఒక వ్యక్తి కాదు..ఉద్యమం": డా. కొండ దేవయ్య

డా. కొండ దేవయ్య మాట్లాడుతూ.. "రంగా ఒక వ్యక్తి కాదు.. ఒక ఉద్యమం కోట్లాది పేదల గుండెచప్పుడు. ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రాణహాని ఉన్నట్టు తెలిసినా, కాపులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు న్యాయం జరగాలనే ధ్యేయంతో రంగా వెనుకడుగు వేయలేదు. అగ్రవర్ణాల దౌర్జన్యానికి ఎదురు నిలిచి ప్రజల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన రంగా నేడు



ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారు." సభను నెలరోజుల పాటు కష్టపడి నిర్వహించిన గాదె బాలాజీ, వంగవీటి చెంతన్ కుమార్, ఈశ్వర్ రాయల్, రాధా రంగా మండలి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

### వారసత్వం కాదు – బాధ్యత

రంగా కుటుంబానికి రాజకీయాలు వారసత్వం కాకుండా బాధ్యతగా కొనసాగాలని, రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు ప్రజల మధ్య ఉండి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని డా. కొండ దేవయ్య స్పష్టం చేశారు.

### కాపుల రాజ్యాధికారమే లక్ష్యం

భారతదేశంలో సుమారు 20 కోట్ల మంది కాపులు ఉన్నారు, ప్రాంతాల్ని బట్టి 12 పేర్లతో పిలవబడుతున్నారని పేర్కొన్నారు. 29 రాష్ట్రాల్లో కాపులకు రాజకీయాధికారం సాధించడమే లక్ష్యంగా ఉద్యమం కొనసాగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో వంగవీటి మోహనరంగా, తెలంగాణలో పుంజాల శివశంకర్ మార్గదర్శకులని గుర్తించారు.

### "వంగవీటి మోహనరంగా.. సమస్త బీసీల స్వాభిమాన స్వరం": ఆర్. కృష్ణయ్య

"వంగవీటి మోహనరంగా కేవలం కాపుల నాయకుడు కాదు%ౌ% సమస్త బీసీల స్వాభిమాన స్వరం.

జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలను రాజ్యాధికారానికి దూరంగా ఉంచుతున్నారు. రంగా మొదటి నుండి బీసీ రిజర్వేషన్‌లకు పూర్తి మద్దతు ఇచ్చారు. రంగా ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకోసం పోరాటం చేశారు అని రంగా హత్య ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదు, బీసీల రాజకీయ ఎదుగుదలపై జరిగిన దాడి." అని అన్నారు.

కాపులు-బీసీలు ఐక్యమైతే దేశ రాజకీయ దిశే మారుతుంది అని స్పష్టం చేశారు.

### ప్రపంచవ్యాప్తంగా మద్దతు: రజనీకాంత్ సంగని పటేల్

"రంగా పోరాటం రాష్ట్రానికే పరిమితం కాదు, ప్రపంచవ్యాప్తంగా కాపుల ఆత్మగౌరవ ఉద్యమం.అమెరికాలోని కాపు, పటేల్ సమాజం రంగా ఆశయాలకు సంపూర్ణ మద్దతు ఇస్తోంది." రంగా మరణించి 37 సంవత్సరాలు గడిచిన మీద అయన మీద అభిమానం ప్రజల్లో ఇప్పటికి అలానే ఉండడం అయన వ్యక్తిత్వని కి నిదర్శనం అని అన్నారు..

### యువతకు పిలుపు: కొత్త లక్ష్మణ్ పటేల్

"రంగా త్యాగం చరిత్ర పుస్తకాలకే పరిమితం కాకూడదు. యువత గుండెల్లో నిప్పులా నిలవాలి. కాపు యువత చదువు, ఉద్యోగం, రాజకీయాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు."

### సంపూర్ణ మద్దతు

తెలంగాణలోని కాపులు, మున్నూరు కాపులు, బీసీలు రంగా కుటుంబానికి అండగా నిలుస్తారని, ఆత్మగౌరవం%-%రాజకీయ న్యాయం పోరాటంలో ఎప్పటికీ వెన్నంటే ఉంటారని నేతలు ఏకస్వరంగా ప్రకటించారు.





